సంక్రాంతి ..దోపిడీ

-ఇష్టారాజ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ తీరు
-ప్రయాణికుల నుంచి అడ్డగోలుగా ఛార్జీలు వసూలు
-ఆర్‌టిసి బస్సులు, రైళ్లలో బెర్తులన్నీ ఫుల్
-విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్‌ను ఆశ్రయిస్తున్న ప్రయాణీకులు
-విమాన ఛార్జీలు సైతం మూడురెట్లు వసూలు

ఉప్పల్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సుల కోసం పడిగాపులు పడుతున్న ప్రయాణికులు దృశ్యం.

హైదరాబాద్, జనవరి 11,ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు సొంతూళ్లకు పయమవుతున్నారు. దీంతో ఆర్టీసి బస్టాండ్‌లతోపాటు,రైల్వే స్టేషన్లు సైతం ప్రయాణికులు రద్దీతో కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లోని జూబ్లీబస్టాండ్, ఎంజిబిఎస్‌లలో ప్రయాణికుల రద్దీతో ఫుల్‌రష్‌గా ఉన్నాయి.పండగ సందర్భంగా ప్రభుత్వం అదనపు బస్సు సర్వీసులు అందుబాటులోకి తెచ్చినా బస్సులకోసం గంటలకొద్దీ పడిగాపులు కాయాల్సి వస్తుందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసి సర్వీసులు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే అదునుగా చేసుకుని కొన్ని ప్రైవేట్ ట్రావెల్‌బస్సులు అధిక ఛార్జీలతో ప్రజలను దోచుకుంటున్నారని ప్రయాణకులు చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు, రాజమండ్రి వంటి ప్రముఖ నగరాలకు వేళ్లే మార్గాల్లో అయితే టిక్కెట్ ధరలు చూస్తే కన్నీళ్లు వస్తున్నాయంటున్నారు ప్రయాణికులు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లేందుకు ఏసీ బస్సు చార్జీలు రూ.1,000 నుంచి రూ.1,800 వరకు ఉంటే.. తాజాగా రూ.4,000 నుంచి రూ.5,000 వరకు పెంచారు. కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగ చేసుకుందామనుకున్న వారు ఈ టికెట్ రేట్లు చూసి జంకుతున్నారు. ఇంత ధరలు పెట్టి జేబులు గుళ్ల చేసుకోని ఇంటికి వెళ్లడం అవసరమా అని కొందరు పునరాలోచనలో పడేలా చేస్తున్నారు. ఇంట్లో ముగ్గురు వెళితే ..ఒకనెల జీతంమొత్తం ట్రావెల్‌బస్సులకే పెట్టాల్సిన పరిస్థితి వస్తుందని అంటున్నారు. పండగ పూట ప్రజల బలహీనతను ఆసరగా చేసుకుని బస్సు ఛార్జీలను రెండు, మూడింతలు పెంచుతూ ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీకి పాల్పడుతున్నాయని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే మ్యాక్సీ క్యాబ్‌లు, మినీబస్సులు సైతం సంక్రాంతికి అధికధరలు వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రప్రాంతం వాళ్లు సొంతూళ్లకు వెళ్లడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖ, కాకినాడ, అమలాపురం, ఏలూరు, కపడ, చిత్తూరు, తిరుపతి తదితర మార్గాల్లో ప్రయాణికులు ఎక్కువగా ఉంటారు. ఇదే మంచి సమయం కావడంతో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు.

బెర్లులన్నీ ఫుల్ ..

అసలు సిసలైన సంక్రాంతి పండుగకు కేరాఫ్ కోస్తాంధ్ర, ఆప్రాంత వాసులు ఎక్కడున్నా సంక్రాంతి వచ్చిందంటే చాలు సొంతూళ్లకు ప్రయాణమవుతారు. కానీ, ఏడాదికేడాదికి ప్రయాణం భారం అవుతుంది. తక్కువ ఖర్చుతో ..సుఖంగా రైలులో ఊరువెళ్దామని ఆశపడిన వారికి నిరాశ ఎదురవుతుంది. హైదాబాద్ నుంచి ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలకు వెళ్లేరైళ్లలో ఒక్కబెర్త్‌కూడా ఖాళీగా కనిపించని పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ నుంచి ఆంధ్రకు వెళ్లే రైళ్లలో గోదావరి ,ఫలక్‌నుమా, చార్మినార్, శాతావాహన, ఈస్ట్‌కోస్ట్, నర్సాపూర్, కృష్ణా, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌రైళ్లకు ఎక్కువగా డిమాండ్ ఉంటుంది. వీటన్నింటిలోనూ జనవరి1 నుంచే 20రోజులపాటు బెర్తులన్నీ నిండిపోయాయి. రైల్వేశాఖ ప్రత్యేకంగా రైళ్లను ప్రకటించింది. అయినా ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు.

మెట్రో రైళ్లలోనూ రద్దీ ..

సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు స్వగ్రామాలకు తరలివెళ్తున్నారు. దీంతో పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. విమాన టికెట్లకు డిమాండ్.సంక్రాంతి పండగకు ప్రజలంతా పెద్ద ఎత్తున సొంతూళ్లకు వెళ్తుండటంతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. ప్రత్యేక బస్సులు, రైళ్లు వేసినా నిమిషాల వ్యవధిలోనే నిండిపోతున్నాయి. ఈ క్రమంలోనే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. దీంతో విమాన టికెట్లకు భారీగా డిమాండ్ పెరిగింది. హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖ వెళ్లే వారికి విమానటికెట్ ధరలు షాక్ కొట్టిస్తున్నాయి. శని, ఆదివారాల్లో హైదరాబాద్ నుంచి కనీస ఛార్జీ రూ.17,500కి పైమాటే బెంగళూరు నుంచి విశాఖ పోవాలంటే కనీసం రూ.12 వేలు పెట్టాల్సిందే. సాధారణ రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు నుంచి కనీస ధర రూ. 3,400 నుంచి రూ.4 వేలు ఉండగా.. ప్రస్తుతం మూడు నాలుగు రెట్లు పెరిగిపోయింది. అయినప్పటికీ, సొంతూళ్లకు వెళ్లాలనే ప్రయాసతో వేలకు వేలు పెట్టుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు.

పుట్ పాత్ వ్యాపారులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే తలసాని

ఎమ్మెల్యేను కలిసిన ఫుట్‌పాత్ వ్యాపారులు

కంటోన్మెంట్, జనవరి 11 ప్రభాతవార్తః పుట్ పాత్ వ్యాపారులకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా డివిజన్‌లోని పాలికాబజార్, మోండా మార్కెట్, 31 బస్‌స్టాప్, ఓల్డ్ జైలు ఖానా ప్రాంతాలలోని పుట్‌పాత్ వ్యాపారులు, హాకర్స్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శనివారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. పుట్‌పాత్‌లపై చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్నారంటూ ట్రాఫిక్ పోలీసులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. సరైన వ్యాపారాలు లేక అవస్తలు పడుతున్నామని, ఇలాంటి పరిస్థితులలో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తే తమ కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థతి ఉందని అన్నారు. స్పందించిన తలసాని శ్రీనివాస్ యాదవ్ ట్రాఫిక్ పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎన్నో సంవత్సరాల నుండి ఇదే వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. సంక్రాంతి పండుగ తర్వాత ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు, అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కారానికి సరైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా మీమీ వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో హాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి అశోక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులు, శ్రీనాద్, అమర్, హాకర్స్ గోవర్ధన్, శివ, బబ్లు, ఆర్తాఫ్ ఉన్నారు.

ఊరెళితే చెప్పండి మీ ఇంటిపై నిఘా ఉంచుతాం : నాచారం పోలీసులు

నాచారం, జనవరి 11 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగకు ఊరెళితే చెప్పండి మీ ఇంటిపై నిఘా ఉంచుతామని పేర్కొంటూ నాచారం పోలీసులు ఇంటింటికి ఆటోలతో మైకుల ద్వార శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ రుద్విర్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వేళ ప్రజలు సొంతూళ్లకు వెళ్లేసమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విలువైన వస్తువులు, నగదును బ్యాంక్ లాకర్లలో పెట్టి వెళ్లాలని సూచించారు. చోరిల నియంత్రణలో రాత్రి వేళల్లో గస్తీ పెంచామని అయినా ప్రజలు కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్లను పిఎస్‌లో ఇవ్వాలని సూచించారు.ఇంట్లో లైటు వెలిగేలా చూసుకోవాలని, పాలప్యాకెట్లు, వార్తా పత్రికలు తలుపు ముందు జమ అవ్వకుండా చూసుకొని ముందుగానే వారికి ఊరెళ్లుతున్నామని సమాచారం ఇవ్వాలన్నారు. చోరీలకు ముందు దొంగలు కచ్చితంగా రెక్కీ చేస్తుంటారని పగటిపూట వేర్వేరు కారణాలతో కాలనీల్లో తిరుగుతుంటారని అది ప్రజలు గ్రహించాలన్నారు. ఇండ్లకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉందన్నారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని డివిఆర్‌ని రహస్య ప్రదేశాల్లో భద్రపర్చుకోవాలని, మొబైల్ యాప్ ద్వార ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు చూసుకోవడానికి విలుంటుందన్నారు. వేర్వేరు కారణాలతో దొంగలు కాలనీల్లో తిరుగుతుంటారని ఎవరైన అనుమానాస్పదంగా తిరిగితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఎంజిబిఎస్‌ను తనిఖీ చేసిన పోలీసు అధికారులు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి ఇతర అధికారులు

హైదరాబాద్ జనవరి 11 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ కోసం ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎంజిబిఎస్ వద్ద భద్రతా ఏర్పాట్లు బందోబస్తు ఏర్పాట్లను శనివారం పోలీసు ఉన్నతాధికారులు తనిఖీలు చేశారు. ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి, అదనపు డీసీపీ జె.నర్సయ్య, సుల్తాన్‌బజార్ ఏసీపీ కె.శంకర్, అఫ్జల్‌గంజ్ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవి, ఎంజిబిఎస్ ప్రాంతీయ మేనేజర్ జె.శ్రీలతతో కలిసి తనిఖీ చేశారు. మహాత్మా గాంధీ బస్టాండ్ (ఎంజిబిఎస్) డిపో వద్ద భద్రతా ఏర్పాట్లు బందోబస్తు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగకు తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు ఎంజీబీఎస్‌కు భారీ సంఖ్యలో ప్రయాణికులు వస్తారనే అంచనాతో తనిఖీలు చేపట్టారు. సౌకర్యాలపై అభిప్రాయాన్ని సేకరించేందుకు ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సంవత్సరం బస్సులు సజావుగా సురక్షితంగా ఎక్కేందుకు నాలుగు అదనపు ప్లాటూన్‌లతో పోలీసులు భద్రతను పటిష్టం చేశారు. సిబ్బందికి సలహాలు, సూచనలు అందించడంతో పాటు గడియారం చుట్టూ కదలికలను పర్యవేక్షించారు.

ఈనెల 13, 14 తేదీలలో నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త

హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ప్రాజెక్టు ఫేజ్ 2 పరిధిలోని కలబ్‌గూర్ నుంచి హైదర్‌నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయా పిఎస్సీ పంపింగ్ మెయిన్‌కు పలు చోట్ల భారీ లీకేజీలు ఏర్పడ్డాయి. వీటిని అరికట్టేందుకు మరమ్మతు పనులు చేపట్టనున్నారు. ఈనెల 13వ తేది సోమవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు 14వ తేది ఉదయం 6 గంటల వరకు ఈ పనులు జరుగుతాయి. కాబట్టి ఈ 24 గంటలు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జలమండలి అధికారులు తెలిపారు. ఓ అండ్ ఎం డివిజన్ 6 - ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, బోరబండ, ఓ అండ్ ఎం డివిజన్ 9 - కేపిహెచ్‌బి కాలనీ, మూసాపేట్, నిజాంపేట్, హైదర్‌నగర్, ఓ అండ్ ఎం డివిజన్ 17 - పటాన్‌చెరు, రామచంద్రాపురం, దీప్తి శ్రీ నగర్, మదీనాగూడ, మియాపూర్, హఫీజ్‌పేట్, ఓ అండ్ ఎం డివిజన్ - 24 బీరంగూడ, అమీన్‌పూర్, బొల్లారం పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సరఫరాలో అంతరాయం ఏర్పడే ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు సూచించారు.

హైదరాబాద్ వార్త

స్వరం మారుతుందా...దానం ధైర్యం ఏమిటి?

-అధికార పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నమా..
-తాజా వ్యాఖ్యలతో రాజకీయ వర్గాలలో జోరుగా చర్చలు..
-దానం పక్క చూపులు చూసే అవకాశం ఉందా?

పంజగుట్ట,జనవరి 11 (ప్రభాతవార్త): దానం నాగేందర్ ఈ పేరు జంట నగరాలతో పాటు తెలంగాణా రాజకీయాలలో సుపరిచితమే. ఎపుడూ ఏదో సంచలనాలతొ వార్తల్లో ఉంటూనే ఉంటారు. అధికార పార్టీలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నా రూటే సపరేట్ అంటుంటారు. ఇపుడు నాగేందర్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై అధికార ప్రతిపక్ష పార్టీలలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. తెలంగాణాలో సంచలనంగా మారిన ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారానికి సంధించి తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కేటీఆర్‌కు మద్దతు తెలియజేసేలా ఈ వ్యాఖ్యలు ఉండడం గమనార్హం.దానం 2023లో ఖైరతాబాద్ నుండి బీఆర్ఎస్ తరుపున పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డిపై విజయం సాధించారు.ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెందడంతో కాంగ్రెస్ పంచన చేరారు. బీఆర్ఎస్ నుండి ఫిరాయించిన మొదటి ఎమ్మెల్యేగా పేరు పొందారు.కాంగ్రెస్‌లో చేరిన కొత్తల్లో దూకుడుగా వ్యవహరించి కాంగ్రెస్ నేతల ఆగ్రహానికి గురయ్యారు. అసెంబ్లీలో కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికూడా కొంత అసహనం వ్యక్తం చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. తర్వాత జూబ్లీహిల్స్‌లోని నందినగర్ విషయంలో హైడ్రా అధికారుల పట్ల చేసిన వ్యాఖ్యలు పార్టీలో పెద్ద దుమారాన్నే లేపాయి. తర్వాత కొంత కాలంగా సైలంట్‌గా ఉండిపోయారు. సడన్‌గా శుక్రవారం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. దానం నాగేందర్ ఈ కారు రేసు వ్యవహారంలో ప్రపంచం దృష్టిని తెలంగాణా ఆకర్షించగలిగిందని వ్యాఖ్యానించి కేటీఆర్‌కు భహిరంగ మద్దతు పలికారు. ఈ వ్యవహారంలో అవినీతి జరిగిందా లేదా అన్న విషయంలో కూడా ఆయన కొంత కేటీఆర్‌కు మద్దతుగానే మాట్లాడారు. ఈ వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నిన్నటి వరకు బీఆర్ఎస్‌కు విలన్‌గా కనిపించిన దానం నేడు ఆయా వర్గాలలో నిజం చెప్పాడు. అంటూ కీర్తింపబడుతున్నాడు. మొత్తం మీద దానం చేసిన వ్యాఖ్యలు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తాయనే విషయంలో రాజకీయ వర్గాలలో పలు గుసగుసలు వినబడుతున్నాయి.కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగరంలో బలం అంతంత మాత్రంగా ఉన్న పరిస్థితుల్లో దానంను హెచ్చరించి వదిలేస్తారా లేదా వివరణ అడుగుతారా అన్న విషయంలో ఇంతవరకు కాంగ్రెస్‌లోనే స్పష్టత లేదు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చూస్తున్న హైడ్రా విషయంలో కూడా దానం తీవ్రంగా వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు.ఏది ఏమైనా దానం చేసిన వ్యాఖ్యలు అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లో పడేశాయని, బీఆర్ఎస్ నేతలకు ఒక ఆయుధాన్ని ఇచ్చినట్లు అయిందని పలువురు పేర్కొంటున్నారు. దానం నాగేందర్ వ్యాఖ్యల వెనుక మరేదైనా ఉద్దేశ్యం ఉందా అనే కోణంలో కూడా పలువురు చూస్తున్నారు. త్వరలో బల్దియా ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మున్ముందు మరిన్ని సంచనాలకు హైదరాబాద్ నాందిగా మారనుంది. దానం వ్యాఖ్యలను ఎవరికి తోచినట్లుగా వారు అన్వయించుకుంటున్నా..కాంగ్రెస్ అధి నాయకత్వం మాత్రం జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు గాంధీభవన్ వర్గాలు అంటున్నాయి.

ఎర్రకుంట కట్టపై వెలిసిన డబ్బాలు తొలగించిన అధికారులు

- బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా చేసిన బిఆర్ఎస్ నేతలు
- రూ.50 లక్షల సొత్తు నేలపాలు చేశారంటున్న బాధితులు

హైదర్షాకోట్ ఎర్రకుంట కట్టపై డబ్బాలు కోల్పోయిన బాధితులతో కలిసి ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు దృశ్యం.

నార్సింగి, జనవరి 11 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ ఎర్రకుంట కట్టపై ఉన్న డబ్బాలను శనివారం తెల్లవారు ఝామున అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో వచ్చి జేసీబీలతో నేలమట్టం చేశారు. గతంలో ఎర్రకుంట కట్టపై సుందరీకరణ పనులు జరుగుతున్నాయి, మీ డబ్బాలు తీయండని అధికారులు చిరు వ్యాపారులందరికి సూచనలు చేశారు. దీంతో కొంత మంది నాయకులతో కలిసి అధికారులు, ఎమ్మెల్యేను కలిసి మాకు న్యాయం చేయాలని, మా డబ్బాలు తొలగించ వద్దని కోరారు. ఇన్నాళ్లు అధికారులు మిన్నకుండిపోవడంతో చిరు వ్యాపారులు మా వద్దకు ఎవరూ రారులే అన్న ధోరణిలో ఉన్నారు. ఒక్కసారిగా శనివారం ఉదయం వచ్చి డబ్బాలను, డబ్బాలలోని సామాగ్రి అంతటిని జేసీబీతో తొలగించారు. దీంతో ఆ డబ్బాల్లో ఉన్న లక్షలాది సామాగ్ర మట్టి పాలైంది. ఈ విషయం తెలుసుకున్న చిరు వ్యాపారులంతా పరుగు పరుగున వచ్చి చూసే సరికి రోజూ పూట గడిచేందుకు నీడనిచ్చిన డబ్బాలన్నీ నేలకూలాయని కన్నీళ్ల పర్యాంతమయ్యారు. డబ్బాలు పక్కకి తొలగించి ఉంటే అందులోని సామాగ్రిని తీసుకునే వాళ్లమని, ఇలా నేలమట్టం చేస్తే అధికారులకు ఏమైనా లాభం వచ్చిందా అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

బాధితులకు అండగా నిలిచిన బిఆర్ఎస్ : చిరు వ్యాపారుల డబ్బాలు తొలగించిన విషయం తెలుసుకున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డిలు తమ అనుచరగణంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులతో కలిసి న్యాయం చేయాలంటూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రూపాయి రూపాయి కూడగట్టుకొని పొట్ట పోసుకుంటున్న చిరు వ్యాపారుల పొట్ట కొట్టడం దారుణమని మండి పడ్డారు. జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై కూడా అధికారులు ఇలాగే పోలీసు బందోబస్తుతో వెళ్లి కూల్చివేతలు చేయాలని సూచించారు. బాధితురాలు పావని మాట్లాడుతూ నా భర్త చనిపోయాడు, చిన్న కూతురు ఉంది, నాకున్న ఒకే ఒక్క ఆధారమైన డబ్బాను నేలమట్టం చేశారని, ఇప్పుడు నేనెలా బతుకాలనీ, నాకెవ్వరు దిక్కు అని గుక్కపెట్టి ఏడ్చింది.

అన్ని డబ్బాలపై ఒకేలా స్పందించాలి

అధికారులు నిరుపేదలపై ఉక్కుపాదం మోపీ, బడా బాబుల పట్ల మెతక వైఖరి ప్రదర్శించడం దారుణమని కాంగ్రెస్ నాయకులు హరీష్‌గౌడ్, రాంప్రసాద్‌లు పేర్కొన్నారు. ఎర్రకుంట 6.25 ఎకరాలు ఉండాలని, కబ్జా చేసి వెలిసిన నిర్మాణాలను కూడా కూల్చి అధికారులు తమ నిజాయతీని చాటుకోవాలన్నారు. అలాగే రోడ్లను ఆక్రమించి వెలిసిన అనేక డబ్బాలున్నాయని, వాటన్నింటిని కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారుల ఏకపక్ష నిర్ణయంను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్తామని, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఇక నుంచి అధికారుల వెంట పడుతామని, అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాలపై కూడా చర్యలు తీసుకునేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

వేడి నీళ్లు మీద పడి నాలుగేళ్ల బాలుడు మృతి



గచ్చిబౌలి, జనవరి 11 ప్రభాతవార్త వేడి నీళ్లు మీద పడడంతో తీవ్రంగా కాలిన గాయాలతో ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడిన నాలుగేళ్ల బాలుడు శనివారం మృతిచెందాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ హృదయ విదారక సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం..మణికొండ సింహపురి కాలనీలో మైస రాజు అనే వ్యక్తి తన భార్య సోనీ, కుమారుడు దీరజ్(4)లతో కలిసి నివాసం ఉంటున్నాడు. రాజు కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషి స్తున్నాడు. కాగా ఈనెల 6వ తేదీన రాజు ఉద్యోగం నిమిత్తం బయటకు వెళ్లిపోగా, రాజు భార్య సోనీ, కుమారుడు దీరజ్‌లు ఇంట్లో ఉన్నారు. కాగా సాయంత్రం 5 గంటల సమయంలో సోనీ స్నానం చేసేందుకు బకెట్‌లో హీటర్ పెట్టి నీళ్లు వేడి చేసింది. నీళ్లు పూర్తిగా వేడిగా ఉండగా, సోనీ ఇంట్లో పనులు చేసుకుం టుంది. అదే సమయంలో ఆడుకుంటూ బకెట్ వద్దకు వచ్చిన నాలుగేళ్ల చిన్నారి దీరజ్ బక్కెట్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిం చాడు. ఈక్రమంలో బకెట్ దీరజ్ వైపు ఒరిగి ఒక్కసారిగా వేడి నీళ్లు ధీరజ్ మీద పడ్డాయి. ఈ ప్రమాదంలో చిన్నారి దీరజ్‌కు కాలిన గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు మొదట నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ధీరజ్‌కు 60శాతం కాలిన గాయాలతో పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి ఉస్మానియా ఆసు పత్రికి తరలించారు. ఉస్మానియా ఆసుపత్రిలో నాలుగు రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ధీరజ్ శనివారం ఉదయం మృతి చెందాడు. ఈమేరకు రాయదుర్గం పోలీసులు సమాచారం అందు కొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అనుకోని ప్రమా దంలో నాలుగేళ్ల చిన్నారి కుమారుడు మృతిచెందడంతో రాజు కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోగా, స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

దొంగతనాలు పాల్పడుతున్న పాత నేరస్తుడి అరెస్ట్

-రూ. 5.92 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం
-సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ అడిషనల్ డిసిపి అందే శ్రీనివాస్

నిందితుడిని అరెస్ట్ చేసి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ....

మలక్ పేట ,జనవరి 11, ప్రభాతవార్త: జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ. 5.92 లక్షల విలువల 75 గ్రాముల బంగారం ఆభరణాలు, నాలుగు వాచీలు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందే శ్రీనివాసరావు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వెస్ట్ బెంగాల్ మునిపార ప్రాంతానికి చెందిన పాత నేరస్తుడు ఆసిఫ్ అలీ సైయిద్ (66) బండ్లగూడ హషమాబాద్ లోని టీ స్టాల్ లో సహాయకుడిగా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి గతంలో 11 దొంగతనాలకు పాల్పడగా ఒక కేసులో ఐదు సంవత్సరాలు జైలు శిక్ష పడింది. జైలు నుంచి విడుదల అయ్యి హైదరాబాద్ నగరానికి వచ్చిన ఆసిఫ్ అలీ టీ స్టాల్ లో సహాయకుడిగా పనిచేస్తూ విలాసాలకు అలవాటు పడటంతో డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయాలని పథకం రచించాడు. దొంగతనం చేసిన సొత్తును తన ఇంటికి తీసుకువెళ్లి వాటిని విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తుండేవాడు. విశ్వసనీయ సమాచారం అందడంతో సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ సైదా బాబు, చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ ఎమ్. రాజు, ఎస్ ఐ లు కవియుద్ధన్, సాయిరాం, మధు, కానిస్టేబుల్స్ ప్రశాంత్, నయన్‌ల బృందం అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో దొంగతనాలు చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. నిందితుడు చాదర్ ఘాట్,హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసినట్టు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.5.92 లక్షల విలువల 75 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీస

విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు

కోట శ్రీనివాసరావుకు పురస్కారం అందజేస్తున్న బాబూ మోహన్

చిక్కడపల్లి జనవరి 11 ప్రభాతవార్త: సినీరంగంలో ఎన్నో పాత్రలు పోషించిన కోటా శ్రీనివాసరావు విలక్షణమైన నటుడని సినీనటుడు బాబూ మోహన్ అన్నారు. ఫిలిం ఎనలిటికల్ అండ్ అప్రిసియేషన్ సొసైటీ(ఫాస్) అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ ఎ.ధర్మారావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన అక్కినేని సెంటినరీ ఫిలిం అవార్డుల బహూకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జీవన సాఫల్య పురస్కారాన్ని కోట శ్రీనివాసరావుకు అందజేశారు. నాలుగు దశాబ్దాల సినీజీవిత అవార్డుల కేటగిరీలో ప్రముఖ సినీ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజకు, రజతోత్సవ సినీ జీవిత పురస్కారాన్ని తుమ్మలపల్లి సత్యనారాయణ, సినీనటి కవితలకు అవార్డులను అందజేశారు. అక్కినేని ఎక్సలెన్సీ అవార్డులను సినీనటులు అశోక్ కుమార్, డబ్బింగ్ కళాకారుడు ఆర్సీఎం రాజు, ఘంటసాల సినీ పాటల గాయకుడు డీఏ మిత్ర, వంశీ ఆర్ట్స్ థియేటర్ శిరోమణి వంశీ రామరాజులకు అందజేశారు. కోట శ్రీనివాసరావుకు జీవిత సాఫల్య పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందని సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.ధర్మారావు అన్నారు. అక్కినేని నాగే శ్వరరావు మీద అభిమానంతో ఈ అవార్డులు అందజేస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నర సింహారావు, డాక్టర్ విజయ్కుమార్ పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు మన సంప్రదాయాలకు ప్రతీకలు

బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఆవరణలో శనివారం సంక్రాంతి సంబురాలు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 11 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఆవరణలో శనివారం సంక్రాంతి సంబురాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ వై.విష్ణుప్రియ హాజరుకాగా కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్‌ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి కళాశాల ప్రాంగణంలో రంగవల్లులతో సందడి చేశారు. విద్యార్థులు మహిళలు అందమైన ముగ్గులు వేసి పండుగలు ముందే కొత్త శోభను తీసుకువచ్చారు.విద్యార్థులు సెల్ఫీలతో వివిధ కళాశాల ఫోటోలను ఆసక్తిగా తిలకరించారు. కల్చరల్ కోఆర్డినేటర్ సుంకరి నవీన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను జరిగాయి.

పార్కుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిల్డ్రన్స్ పార్క్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జనవరి 11 ప్రభాతవార్త: పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి మదర్ డైరీ పార్క్ లో చిల్డ్రన్స్ పార్క్ ను ముఠా గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రవి చారి, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ముదిరాజ్, బబ్లు, పార్క్ ప్రెసిడెంట్ రత్నాకర్ రెడ్డి, వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, బిజెపి రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గడ్డం సతీష్ పాల్గొన్నారు.

17న ఎస్‌పిజి చర్చ్ గ్రౌండ్‌లో 'క్యాంప్‌ఫైర్' కార్యక్రమం

సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: గత ఏడాది-2024లో ప్రజల పట్ల యేసు ప్రభువు చూపిన కృపకు ధన్యవాదాలు తెలుపుతూ నూతన సంవత్సరం-2025లో ప్రజలందరిపైన ఆయన దయ, కరుణ, రక్షణ, ప్రేమ, అశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ ఈ నెల 17వ తేదీ సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లోని ఎస్‌పిజి చర్చ్ గ్రౌండ్‌లో 'క్యాంప్‌ఫైర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటి తెలిపింది. ఈ మేరకు శనివారం నాడిక్కడ మీడియా తో యూనిటి అధ్యక్షురాలు డాక్టర్ రాథామ్యాథ్యూస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ జాయ్‌చెరియన్, అనిల్ థామాస్, మైనార్టి ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ దీపక్‌జాన్, రెవరెండ్.సిన్హా పాల్గొంటారని, అలాగే మోడరేటర్ ఆర్చ్ బిషప్ సింగం విల్సన్, డాక్టర్ సాధు సత్యనాథ్, సి.హెచ్.సుధీర్, డాక్టర్ అబ్రహం, రెవ్ డెవిడ్ ఫ్రాంక్లిన్, డెవిడ్ నార్ఫోక్, సుజివన్ బిషప్ ఆనంద్‌కు మార్, బిషప్ ములకల భాస్కర్ తదితరులు పాల్గొంటారని చె ప్పారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రార్థనలతోపాటు భక్తిగీతాల ఆలాపన కొనసాగుతుందని ఆమె వివరించారు. మరిన్ని వివరాలకు 9849 745260, 9989442072లో సంప్రదించాలని ఆమె కోరారు.

విభిన్న ఆకారంలో రంగవల్లులు

ముగ్గులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బిస్వా తదితరులు

గన్‌ఫౌండ్రి,జనవరి 11ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళాలు ముగ్గులు వేయడంఅభినందనీయమని గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓప్రకాష్‌బిస్వా ఆద్వర్యంలో చాదర్‌ఘాట్ విక్టరీ ప్లేగ్రౌండ్‌లో మహిలా,యువతులు పోటాపోటిగా ముగ్గులను వేశారు.రంగు రంగుల ముగ్గులనుతీసుకుని వచ్చి విభిన్న ఆకారాలతో వివిధ ఆకారాలతో పాటు వివిధ డిజైన్లలో చక్కగా ముగ్గులు వేశారు.ఈకార్యక్రమంలో గోల్కొండ బిజెపి జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్,బిజెపి సీనియర్ మహిళా నాయకురాలు అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కింగ్ ఫిషర్ బీర్లపై నిషేదం విధించి, కల్లు, నీరా ఉత్పత్తులను ప్రోత్సహించాలి

సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాలలో కింగ్ ఫిషర్ బీర్లపై నిషేదం విధించి ప్రజల ఆరోగ్యం, ఆర్థిక సంక్షేమం, ప్రాచీన గ్రంధాలను కాపాడటానికి కల్లు, నీరా ఉత్పత్తులను ప్రోత్సహించాలని బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కింగ్ ఫిషర్ సంస్థకి అనుకూలంగా తీసుకున్న నిర్లయాల వల్ల మోనోపలి ఏర్పడిందని, దీని వల్ల స్థానికంగా నాణ్యమైన బీర్లను ఉత్పత్తి చేసే చిన్న కంపెనీలకు మార్కెట్‌లో నిలదొక్కుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ తల బిరుసుతోనే ఏకంగా ప్రభుత్వాన్ని బెదిరించే స్థాయికి యుబి గ్రూప్ వచ్చిందని, మాకు డబ్బులు మిగలడం లేదని ఆ సంస్థ గగ్గోలు పెడుతున్నదని ఎక్కువ ఖర్చులేకుండా తీయారయ్యే బీరుకు 18 శాతం సరిపోవడం లేదని అని ప్రశ్నించారు. బ్లాక్ మెయిల్ చేసి ధరలు పెంచేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నదని, మార్కెట్‌లో అంతకంటే ఎక్కువ నాణ్యమైన బీర్లు సరఫరా చేసే చాలా కంపెనీలు ఉన్నాయని, మోనపలి ఏర్పడటం వల్ల చాలా కంపెనీలు తెలంగాణలో అమ్మకాలు చేయలేకపోతున్నాయన్నారు. ప్రభుత్వ రాయితీలపై నడిచే కంపెనీలు ప్రభుత్వాలను బెదిరిస్తే చూస్తు ఊరుకోబోమని, కంపెనీ వత్తిడితో బీర్ల ధరలు పెంచి ప్రజలపై భారం మోపవద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బేవరేజ్ కంపెనీలు మిలియన్ల లీటర్ల నీటిని అక్రమంగా తీసుకువెళుతున్నాయని వాటిని వెంటనే అపాలని కోరారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న యుగంధర్‌గౌడ్

ఉపయుక్త గ్రంథాలు వైజయంతి సప్తశతి : డా. కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, జనవరి 11 ప్రభాతవార్త : విహారి రచించిన జగన్నాథ పండితరాయలు నవలా సమాలోకన సమీక్షా వ్యాసాల సంకలనం వైజయంతి, సుధామ సప్తపదులు కవితలతో విహారి సంపాదకత్వంలో రూపొందిన సప్తశతి గ్రంథాలు వైవిధ్యభరితం, ఎంతో ఉపయుక్తమైనవి, ప్రతీఒక్కరూ తప్పక చదవాల్సినవని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, ఎం.వి. ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం జరిగిన వైజయంతి, సప్తశతి గ్రంథాల ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి అధ్యక్షుడు డా. వై.రామకృష్ణారావు, జి.వల్లీశ్వర్, సింహప్రసాద్, సి.ఎస్.రాంబాబు తదితరులతో కలిసి వైజయంతి, సప్తశతి గ్రంథాలను ఆవిష్కరించి ప్రసంగించారు. విహారి నవలా రచనలో శిల్పం, భాషా రచన చాలా గొప్పగా ఉన్నాయని, గ్రంథంలో సమీక్షకులు ఎంతో కూలంకషంగా చర్చించారని అన్నారు. అలాగే సప్తశతిలో కవులు ప్రాసలతో పాటు చక్కని భావాన్ని వ్యక్తపరిచారని కొనియాడారు. వైజయంతి నవలలో విహారి చేసిన వర్ణనలు అందర్నీ చదివించేవిగా ఉన్నాయని, చరిత్రను నవలా వ్రాసేటప్పుడు ఆనాటి సామాజిక అంశాలను పరిశోధించి వ్రాసారని వల్లీశ్వర్ అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మట్టిగుంట వెంకటరమణ వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది.

గ్రంథాలను ఆవిష్కరిస్తున్న కె.వి.రమణాచారి, వెంకటరమణ, మురళీకృష్ణ, రామకృష్ణారావు తదితర అతిథులు

క్రీడలను భ్రష్టు పట్టిస్తున్న జితేందర్ రెడ్డి

-శాట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి విమర్శ

హైదరాబాద్,జనవరి 11,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారుగా క్రీడా రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, అందరినీ ఏకం చేయాల్సిన బాధ్యత ల్లో కొనసాగుతున్న ఏపీ జితేందర్ రెడ్డి స్వార్థపూరిత ఆలోచనలతో క్రీడలను భ్రష్టు పట్టిస్తున్నారని క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి విమర్శించారు. జాతీయ స్పోర్ట్ కోడ్ ప్రకారం అర్హత లేకపోయినా, ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి వారించినా.. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ (టీఓఏ) అధ్యక్ష పదవికి పోటీపడిన జితేందర్ రెడ్డి ఇప్పుడు ఏకంగా టీఓఏ భవితవ్యాన్నే ప్రశ్నార్థకం చేశారన్నారు. జితేందర్ రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికైన టీఓఏ ఆఫీస్ బేరర్ల ప్యానెల్‌కు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) గుర్తింపు నిరాకరించింది. ఫలితంగా, రానున్న 38వ జాతీయ క్రీడల్లో పోటీపడే తెలంగాణ జట్లు, క్రీడాకారులు అయోమయంలో పడిపోయా రన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి వద్దే క్రీడా మంత్రిత్వ శాఖ ఉండి కూడా, తెలంగాణ లో క్రీడలకు ఇటువంటి పరిస్థితి దాపురించటం శోచనీయమని విమర్శించారు. క్రీడలపై సిఎంను తప్పుదోవ పట్టిస్తున్న జితేందర్ రెడ్డి తక్షణమే టీఓఏ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అప్పుడే తెలంగాణ ఒలింపిక్ సంఘానికి ఐఓఏ నుంచి అధికారిక గుర్తింపు లబి.స్తుందన్నారు. క్రీడా రంగంపై మంచి పట్టు, విశేష అనుభవం, క్రీడాభివృద్ధిపై మక్కువ ఉన్న టువంటి వ్యక్తిని క్రీడా సలహాదారుగా నియమించాలని సీఎంను వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు.

గౌడజనహక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 11,ప్రభాతవార్త: ఈరోజు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో గౌడజన హక్కుల పోరాట సమితి(మోకుదెబ్బ)జాతీయ కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ చేతులో మీదుగా ఆవిష్కరించారు. ఈమేరకు మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్ట్ న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సింలు గౌడ్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధిబృందం రవీంద్ర భారతిలో మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుంది అన్నారు. త్వరలో అర్హులైన వారిని గుర్తించి రెండవ విడత 10వేల సేఫ్టీ మోకులను విడుదల చేస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను విడుదల చేసి భాదిత కుటుంబాలకు అంద జేస్తామన్నారు.గీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. అనంతరం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పుష్ప గుచ్చాలతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వేంపల్లి సంతోష్ గౌడ్, అంబాల వేణు గౌడ్ బొజ్జా చిన్న గౌడ్, సూదుల భూమేష్ గౌడ్, బండకింది రామ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, నర్సాగౌడ్, సిద్ధిరాములుగౌడ్, సురేష్‌గౌడ్ తదితరులు

ఆకట్టుకున్న శిరంశెట్టి ఆనంద్ 'ఫణిగిరి బుద్ధిస్ట్' చిత్రాలు

శిరంశెట్టి ఆనంద్ ఏర్పాటు చేసిన ఫణిగిరి బుద్ధిస్ట్ సైట్ చిత్రప్రదర్శను ప్రారంభోత్సవంలో పాల్గొన్న కుర్రా జితేందర్ బాబు,డాక్టర్ రాజేందర్‌రెడ్డి,శిరంశెట్టి కాంతారావు,డాక్టర్ బంటు క్రీష్ణ తదితరులు

హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త : చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ప్రముఖ చిత్రకారుడు శిరంశెట్టి ఆనంద్ ఏర్పాటు చేసిన ఫణిగిరి బుద్ధిస్ట్ సైట్ చిత్రాలు ఎందరో చిత్రకళ అభిమానులను, ప్రముఖులను ఆలోచింప చేస్తున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం బుద్ధ చరిత్రపై ఆరు నెలలు శ్రమించి 100కు పైగా చిత్రాలు వేసి ప్రముఖుల సమక్షంలో ఆర్ట్ ప్రదర్శన,ఆర్ట్ పుస్తకా విష్కరణ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నడిగూడెం రాజావారి కోట నిర్వాహకులు, ఆర్టిస్ట్ కుర్రా జితేందర్ బాబు మాట్లాడుతూ ఫణిగిరి బుద్ధ చరిత్ర చాలా గొప్పదని, తవ్వకాలు జరిపే ముందు నేను ముదున్నానని చెప్పారు. శిరంశెట్టి ఆనంద్ ప్రతిభ అద్భుతం అంటూ అభినందించారు.డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చిత్రకళ వెలకట్టలేనిదని ఆనంద్ బొమ్మలకు పారితోసికం ఇచ్చి కొన్ని బొమ్మలు తీసుకున్నానని ఆనంద్‌ను అభినందించారు. ప్రముఖ కథా రచయిత శిరంశెట్టి కాంతారావు మాట్లాడుతూ మా ఆనంద్ బొమ్మలు అద్భుతం అంటూ, బుద్ధుడి ప్రథమ శిష్యుడు ఆనందుడే అంటూ అభినందించారు. మరొక అతిధి డాక్టర్ బంటు క్రిష్ణ మాట్లాడుతూ అలుపెరుగని చిత్రకారుడిగా ఆరు నెలలు శ్రమించి బొమ్మలు వేశాడని ఆనంద్‌ను అభినందించారు. ఈ వేడుకలో ప్రముఖులు,చిత్రకారులు కాసుల పద్మావతీ, కోట ప్రసన్నజ్యోతి, అనుపోజు ప్రభాకర్, పురుషోత్తం తదితరులు ఫణిగిరి బుద్ధిస్ట్ చిత్ర ప్రదర్శన తిలకించి ఆనంద్‌ను అభినందించారు.

కెపిహెచ్‌బి కాలనీలో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీల్లో బహుమతులు అందుకుంటున్న మహిళలు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 11, ప్రభాతవార్త కెపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్, శేరి మమతా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం శనివారం కేపీహెచ్బీ కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రంగులతో అందమైన ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి ఆరు వరకు ఉత్తమమైన ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. అంతేకాకుండా ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు గిఫ్ట్ బాక్స్‌లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రేష్మ, లక్ష్మీ, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణింద్ర కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పేట్‌బషీరాబాద్‌లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

పేట్ బషీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త

మేడ్చల్ రవాణా శాఖ అధికారి రఘు నందన్‌గౌడ్ ఆదేశాల మేరకు శనివారం పేట్ బషీరాబాద్‌లోని ఆర్టీఓ కార్యాలయం ముందు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ త్రివేణిభాయ్, అన్న పూర్లలు హెల్మెట్ ధరించి వాహనం నడుపు తున్న వారిని అభినందిస్తూ గులాబీ పువ్వు, చాక్లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ గంగాధర్, జంగయ్య, రవీందర్, హోంగార్డ్ మల్లేష్, పాండురంగ రెడ్డి, మల్లేష్ పాషా తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
E.P.No. 75 of 2018 IN Dispute No. 78 of 2012

Between:
M/s. Margadarsi Chit Fund P Limited ...Decree Holder
AND
Mr. V.Nagesh & Others ...Judgment Debtors

To
Jdr. No.2: Mrs. V.Bhoolaxmi, W/o. V.Nagesh, R/o. H.No. 18-3-463/1/177 /A, Rajannabowli, Aliabad, Hyderabad.

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs.10,47,897/-. Auction is going to be held on 12.02.2025 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR No.2 Mrs. V.BHOOLAXMI REGISTERED VIDE DOCUMENT NO.2050/2016, DT.21.04.2016.

All that the House Bearing Municipal No.18-3-463/1/177/A, on Part of Plot No.176/2, in Survey Nos.2 to 5, 227 and 228, admeasuring 97.00 Square Yards or equivalent to 81.10 Square Meters, situated at Rajannabavi Colony, Dhanalazmi Co-Operative Housing Society, Outside Alilabad, Hyderabad. Registered under the SRO-Azampura, Hyderabad and bounded by: North : Road & Neighobour's House, South : 30' Wide Road, East : Neighbour's House, West : 30' Wide Road. The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

//BY ORDER OF THE COURT//
Sd/- R.Chakradhar, Advocate, H.No.6-1-295/1, II Floor, Near N.T.R. Statue, Padmarao Nagar, Secunderabad.

PUBLIC NOTICE

General Public are hereby informed that I have lost our original link sale deed bearing Doc No 284 of 2008 dt 08/02/2008 of SRO Balanagar executed by 01) Sri Gullapali Sudheer S/o. Sri Sudershan Rao and 02) Sri K S Rama Rao S/o. Nagabhushanam in favor of Sri Anurag Bunyan S/o. Sri Augustine Bunyan in respect of Shop No G-3 in Ground floor of **"SHANTHA RESIDENCY"** with Plinth area of 1100 sq.ft including common area bearing part of premises No.8-7-149(Old No 5-45/25) on Plot No 25 in Sy No 41 and H.No 8-7-118/A/1 on Plot No 26 in Sy No 41 Situated at Ghouri Nagar Old Bowenpally Village Balanagar Mandal, Under GHMC Kukatpally circle, Ranga Reddy District, Telangana State while I was on my way from my residence AT Public Sector Colony New Bowenpally, Secunderabad to Alpha Prints near Union Bank of India, New Bowenpally for taking photocopies on my Two wheeler Honda Activa (White color) bearing M V Registration No AP 1OBB 5299) on 10/01/2025 after I reached Alpha Prints New Bowenpally the bag containing original Link document at 1800 hrs was found missing. In this regard I have also lodged a Complaint with SHO New Bowenpally P S. If anybody could locate the original documents as detailed supra are requested to hand over the same to me at the below mentioned address, they will be suitably rewarded

MAJID KHAN,
R/o. Plot No 36, Public Sector Colony Tirumalagiri, Bowenpally Hyderabad -500011. **Mobile No 9848180267**

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE, R R DISTRICT, AT L.B.NAGAR
Between O.S.No 262 of 2023
Katari Apparao ....Plaintiff
AND
Madhana Venu & others ...Defendants

NOTICE

To Madhana Venu S/o.Madhana Hari Babu, Aged about 49 years, Occ: Business, R/o. Door No.8119, Janapriya Metropolis, Mothinagar, Hyderabad-500018, Cell No. 9701862345 Please take notice that the above named Plaintiff filed a suit for declaration of his Status with the deceased Smt K. Bharathi, W/o Katari Appa Rao and Declaration of Title and Perpetual injunction in respect of all that piece and parcel of land bearing Plot No. 682, admeasuring 513 Sq. Yards or 428.8 Sq. Meters in Sy. No. 229, ward No.4, Block No.8, situated at Surya Nagar, Bagh Hayathnagar village, Hayathnagar Revenue Mandal,Under L.B.Nagar Municipality, R.R. District, against you and to whosoever it may concerned and the above said suit is posted on 10-02-2025 at 10:30 AM for your appearance and answers if any. Therefore, I hereby requested you to appear in the above said suit proceedings in O.S.No.262 of 2023 either in person or through an advocate on 10-02-2025 at 10:30 A.M.,before the above Hon'ble court, otherwise the matter will be decided in your absence as per law.

//BY ORDER OF HON'BLE COURT//
PUSHADAPU SUBBA RAO ADVOCATE
R/o.
H.No.5-270/02 Chandra Nagar, Chintal, Hyderabad-500 054. **Ph: 9440346561**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH). ACP CF NO : 334 OF 2021

Between :
KAPIL CHITS (HYD) PVT. LTD.
KHAIRATHABAD Branch
FKBT02R - 24 ...DISPUTANT
AND
MR, D. VIJAY SRI , & Others ...OPPONENT

To,
1. Mrs. Vijaysri Devareshaty, W/O. Bhaskar, Aged About: 37years, Occ: Business, R/O. Plot No 268, Silveroad, Bangiows Charllapally, Hyderabad, Telangana.
2. Satish Kumar Kuna, S/O Srisailam K, Aged About 43 Years, Occ: Business, R/O. H No.117/A, Meerpet, Mallapur, Hyd, Telangana.
3. Veerendera Vanamala, S/O Veeresham V, Aged About 42 Years, Occ: Business, R/O. P.No. 9 Sy No. 443, Bhavani Nagar, Kushaiguda, Kapra, Hyd,Telangana.
4. Vijay Kumar Katta, S/O Narsimha K, Aged About 34 Years, Occ: Sr Technicial Officer Emp Code 134312 Hyderabad, R/O. H No.A-193, Hcl Colony, Ashok Nagar, Hyd, Telangana.
5. Sridhar Pawai, S/O Ramaiah P, Aged About 38 Years, Occ: Business, R/O. H.No.254/1, Krishna Reddy, Kushaiguda, Hyd, Telangana.
6. Nagaraju Chakinala, S/O Prabhakar Ch, Aged About 44 Years, Occ: Business, R/O. H No.2-83/3, Chandrapuri Colony, Saibaba Tempple Jawaharnagar, Hyd, Telangana.
7. Vijaya Bhaskar Devarashetty, S/O Buchi Ramulu D, Aged About 40 Years, Occ: Business, R/O. H No.2-68, Chandrapally, Uppal, Hyd, Telangana.
8. Stayanarayana Kurella, S/O Narsaiah K, Aged About 56 Years, Occ: School Assistant Emp Code 1937519 Zphs Rahimkhanpet Athmakur Yadadri Bhongir, R/O. H.No.11-13-1084/2, Kushala Aprts Vasavi Colony, Kothapet, Hyd, Telangana.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs.6,537/-.** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **21-01-2025 at 3:00 PM** failing which the matter will be decided exparte in accordance with law.

By order of the court.
B. SRI HARI
Advocates, Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH). ACP CF NO : 337 OF 2021

Between :
KAPIL CHITS (HYD) PVT. LTD.
KHAIRATHABAD Branch
FKBL06H - 11 ...DISPUTANT
AND
MR, MD. ABDUL MASOOD , & Others ...OPPONENT

To,
1. Mr. Abdul Masood Mohammed, S/O. Abdul Kareem, Aged About: 45years, Occ: Business Recief Diagnostic Center, R/O. 9-4-62/33, Mehraj Colony, Tolichowki, Hyd, Telangana.
2. Qamaruddin Mohd, S/O Sharfuddin Mohd, Aged About 55 Years, Occ: Sanitary Jawan Emp No. 843 G.H.M.C C05 Circle No.5 Charminar 2 Dept Hydrabad, R/O. H No.8-14-24/4/1, Mailardevipally, Ranagreddy, Telangana.
3. Abdul Mansoor Mohd, S/O Abdul Kareem Mohd, Aged About 38 Years, Occ: Business Mobile Reparing, R/O. H.No.9-4-62/33, Meeraj Colony, Tolichowki, Hyd, Telangana.
4. Abdul Maqsood Mohd, S/O

స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు..

జీడిమెట్ల, జనవరి 11, ప్రభాతవార్త : స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం, రవి నారాయణ రెడ్డి నగర్, గాలి పోచమ్మ బస్తిలో వడ్డే ఓబన్న చిత్రపటానికి అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు అఖిల భారత వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్‌లు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి, రాష్ట్ర అధ్యక్షురాలు కుంచపు రమా, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఇడగోట్టి పార్వతి, రాష్ట్ర యువజన అధ్యక్షులు బోదాసు శ్రీనివాస్, రాష్ట్ర కార్మిక ప్రధాన కార్యదర్శి రేగడి నాగేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన అధ్యక్షులు వడ్డే మురళి, గ్రేటర్ హైదరాబాద్ యోజన అధ్యక్షులు ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలి : సాయిబాబా

ముషీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన ఉండ టం లేదని, ఇటువంటి ద్వంద్వ వైఖరిని ముఖ్యమంత్రి మార్చుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా హితవు పలికారు. శనివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా క్రింద 15 వేలు ఇస్తామని ప్రకటించి, దానిని 12 వేలకు కుదించారని గుర్తు చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన సందర్భంగా బెనిఫిట్‌షోలకు తమ ప్రభుత్వం అనుమతి ఇవ్వదని, రేట్లు పెంచమని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి మాట మార్చి బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వటమేమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై హైకోర్టు కూడా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వటం కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టని విమర్శించారు. తెలంగాణలో పుట్టి, తెలంగాణ ప్రజల అండదండటలతో ఎదిగిన దిల్‌రాజ్ తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడటం విచారకరమని, తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా ప్రభుత్వం : బిజ్జ దుర్గాప్రసాద్

మెహిదీపట్నం, జనవరి 11, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బిజ్జ దుర్గాప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు నేతన్నలకు అండగా నేతన్న పొదుపు, నేతన్న అభయహస్తం, నేతన్న భద్రత పథకాలను ప్రవేశ పెడుతూ జీవోలను విడుదల చేయడంతో శనివారం కార్వాన్ మార్కండేయ భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజ్జ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం నేతన్నల అభివృద్ధి కోసం నైతన్న పొదుపు, అభయ హస్తం, భద్రత పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత ప్రభుత్వాలు నేతన్నాలను పట్టించుకోకపోవడంతోనే వారి జీవన విధానాలు నేటికీ మెరుగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మేయర్ కుటుంబ సభ్యులు

నిజాంపేట్, జనవరి 11, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శనివారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి వారి కుమారులు యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి, రిశీకేశ్ రెడ్డిలు కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు ప్రజలు ఎల్లపుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ శ్రీమన్నారాయణ హై స్కూలో సంక్రాంతి సంబురాలు

నిజాంపేట్, జనవరి 11, ప్రభాతవార్త

శ్రీ శ్రీమన్నారాయణ హై స్కూల్‌లో గత రెండు రోజులుగా సంక్రాం తి సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, నాటికలలో ఆబాల గోపాలాన్ని అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా స్కూల్ కరెస్పాండెంట్ సతీష్ వర్మ, హెచ్‌ఓడీ హర్ష రెడ్డి, అలాగే ప్రధాన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం పాల్గొని ఈ కార్యక్రమాలను దిగ్విజయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను బృందా లుగా ఏర్పాటు చేసి రంగవల్లుల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన మొదటి, రెండవ, మూడవ బహుమతు లను అందజేసి విద్యార్థులను ఆనందింప చేశారు.

విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా నా దృష్టికి తీసుకురండి

